prajamantalau daily pages (15-02-24)_times of varha main (13-2).qxd 2/15/2024 5:11 AM Page 4



## నూకపెల్లి అర్బన్ కాలనీ శ్రీసరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



నూకపెల్లి అర్బన్ కాలనీ లో కొండపై వేంచేసి ఉన్న సరస్వతి మాతా ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంక రించారు. సామూహికంగా అక్షరాభ్యాసములు, హెూమ ము నిర్వహించారు. అమ్మవారిని ఉ దయం పంచామృతాలతో అభిషేకించారు. ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు విశేష సంఖ్యలో కొండపైకి చేరుకొని మూల మూర్తిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. వైదిక క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్యామ్ సుందర్ శర్మ ,రమేష్ శర్మ, సాయి శర్మలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు బండారి కమలాకర్ రావు కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. మల్యాల పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వణాధికారి అంగలి రాజం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అవారి శివకేసరి బాబు, రేపల్లె హరి కృష్ణ, ఎలిమెల్లి సత్తయ్య, బోనగిరి రజని బృందం, నల్గొండ సురేష్ బృందం వివిధ సేవ కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించారు.

## ఘనంగా అక్షరాభ్యాసం

**మహదేవపూర్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



మండల కేంద్రములోని శ్రీ సరస్వతి శిశు మందిర్ (ఇ.మీ.) పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. 3 సంవత్సరాలు పూర్తయిన చిన్నారులకు అక్షర స్వీకారం నిర్వహించారు. గణపతి హవనం, సరస్వతీ హెూమం నిర్వహించారు. ఈ సంద్భంగా పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆరవెల్లి జగన్మోహన్, కొక్కు పూర్ణ చందర్, వెన్నపురెడ్డి సరోజన, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కలెక్టర్ ఆధ్వర్యంలో 17న హెచ్ సిఎల్ టెక్, బి-హెచ్ సాఫ్ట్ వేర్ రంగంలో ఉద్యోగ మేళా

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బి ప్రోగ్రాం కొరకు 2023/24 ఎంపీసీ/ ఎం ఇ సి లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు 17 ఫిబ్రవరి 2024 రోజున ఉదయం 9 గంటలకు వి ఎస్ కె ఎన్ ఆర్ (బాయ్స్) ప్రభుత్వ జూనియర్ కాలేజ్ జగిత్యాలలోలి మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా డి ఐ ఈ ఓ నారాయణ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ మరియు ప్రైవేట్ కళాశాలలలో 2023 లో పూర్తి చేసిన వారు 2024 ఎంపీసీ/ ఎం ఇ సి లో 75% ఓవరాల్ గాను, 60% మార్కులు మ్యాతమాటిక్స్ లో పొందిన అర్హులైన అభ్యర్థులు తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, (2) ఇంటర్మీడియట్ 2024 లో పాస్ కాబోతున్న వారు అయితే ఫస్ట్ ఇయర్ సర్టిఫికెట్ జిరాక్స్, (3) ఆధార్ కార్డు జిరాక్స్, (4) ఒక ఫోటో అండ్, (5) ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. మరియు పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 7569177071 సంప్రదించాలని పేర్కొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి రూ. 10,116 విరాళం

### అందజేసిన కొప్పూరు వాసి శ్రీలత ప్రసాద్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



ములుకనూరు లోని విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి ఆలయానికి కొప్పూర్ గ్రామానికి చెందిన తంగళ్ళపల్లి శ్రీలత ప్రసాద్ తనవంతుగా రూ. 10,116 లు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భగత్ సింగ్, గౌడ బాలాజితో కలిసి మాట్లాడుతూ%ౌా%. దాతల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించామని అన్నారు. దాతలు విరాళాలు అందజేసి, ఆలయ అభివృద్ధిలో పాల్గొని, అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## వీర సైనికులకు ఘన నివాళి అర్పించిన ప్రగతి హై స్కూల్

**రాయికల్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**

ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో వీరమరణం పొందిన భారత జవాన్లకు నివాళులర్పిస్తూ, రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ.... దేశసేవ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని సైనికుల త్యాగాన్ని మనందరం గుర్తించాలని, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల అవసరాలకు ఇసుక వాహనం వెబ్ సైట్ ప్రారంభం

**జగిత్యాల ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



జిల్లాలో భవన నిర్మాణాల, ఇతర అవసరాలకు ఇసుకను అందు బాటులోకి తీసుకురావడానికి మన ఇసుక వాహనం వెబ్ సైట్ ను ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా వ్యాప్తంగా 6 ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధర్మపురి మండలంలోని రాజారాం, ఆరేపల్లి, కోరుట్ల మండలంలోని పైడి మడుగు, రాయికల్ మండలంలోని కుటిక్యాల, జగన్నాథ్ పూర్, మల్లాపూర్ మండలంలోని సాతారం, మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్, కథలాపూర్ మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామాలలో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా రూపొందించిన మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. గూగుల్ లో మన ఇసుక వాహనం ఓపెన్ చేసి ఇసుకను బుకింగ్ చేసుకుంటే వారికి దూరాన్ని బట్టి చెల్లింపుల ఆధారంగా ఇసుకను సరఫరా చేయ డం జరుగుతుందని తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా కూడా ఇసుకను ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా అక్రమ ఇసుక రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో వినియోగదారుని హెల్ప్ డెస్క్ నెంబర్లు 040-23120421/ 8333923732/ 9032299262 కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 11 జిల్లాల్లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే పారదర్శకంగా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, జిల్లాలోని నిర్మాణ రంగంలో ఉన్నవారు కానీ, భవన నిర్మాణ యజమానులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాల పనులను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకున్న పక్షంలో ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల సలహా లు, సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు పరు స్తున్నామని కలెక్టర్ తెలిపారు. రానున్న కాలంలో ఇసుక విని యోగంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించామని తెలిపారు. జిల్లాలోని ఇసుక రవాణా దారులు, ట్రాక్టర్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.... గోదావరి నదీ పరివాహక ప్రాంతాలలోని ఇసుకను ప్రజల అవసరానికి వినియోగించుకునే విధంగా మన ఇసుక వాహనం కార్యక్ర మాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కలిగే విధంగా ప్రచారం నిర్వహిం చాలని సూచించారు. ఈ సమావేశంలో సి.సి.జి. డైరెక్టర్ వై.యం. గోపాల కృష్ణ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ. గౌతమ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, జిల్లా పరిషత్ డిప్యుటీ సి.ఈ.ఓ. రఘువరన్, మైనింగ్ ఏ.డి.విజయ్ కుమార్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, రాయికల్, ధర్మపురి తహసిల్దార్లు, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య ప్రక్రియ నిరంతర ప్రక్రియ .. ఒక్కరోజులో ముగిసేది కాదు

### పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి : స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7వ, తేదీ నుండి 14 వ, తేదీ వరకు నిర్వహించిన పారిశు ద్ధ్య పనుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా మల్లారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారం రోజులుగా జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ పనులు నేటితో ముగిసాయని, పారిశుద్ధ్య ప్రక్రియ ఒక్క రోజుతో ముగిసేది కాదని నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రజలు సహకరించి పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుగులోతు లలితా శ్రీనివాస్, సెక్రటరీ రాజు, మహిళా సంఘం నాయకురాలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్, గ్రామపంచాయతీ సిబ్బంది, వివోలు తదితరులు పాల్గొన్నారు.

# నైట్ హాల్ట్ బస్సు సమస్యను తీర్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**




కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల నుండి రాయికల్ మీదుగా కొత్తపేట నైట్ హాల్ట్ బస్సు ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవ తో పున ప్రారంభించారుగతంలో మాదిరిగానే కొత్తపేట బస్సు రాత్రి జగిత్యాల నుండి 8:45 నిమిషాలకు బయలుదేరి రాయికల్ మీదుగా కొత్తపేటలో హాల్టు అయి ఉదయం ఐదున్నరకు కొత్తపేట నుండి రైకల్ మీదుగా జగిత్యాల బయలుదేరుతుంది గత 9 సంవత్సరాల నుండి ప్రజలు ఈ బస్సు కోసం చాలా సార్లు వినతులు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం స్పందించకపోవడం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి చెప్పగానే స్పందించి బస్సును పూన ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్, జగిత్యాల నియోజకవర్గ యూత్ సెక్రెటరీ కొయ్యడు మైపాల్ , ఏద్దండి దివాకర్ ఎద్దండి భూమారెడ్డి గన్నవరం ప్రభాకర్ బాపురం నరసయ్య, రాకేష్ నాయక్, బొంగుని భూమ గౌడ్,శంశిర్, నరసింహారెడ్డి గుండేట ఆనంద్ ఖలీల్, మున్నుభాయ్, షాకీర్, అశోక్, కడకుంట్ల నరేష్, దాసరి గంగాధర్, జక్కుల రవి, కొత్తపెల్లి గోపాల్, గణేష్, రాజేష్ జనార్ధన్ శివ రఘు, మధు తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తకొండ పురుషుల పొదుపు సమితిల అధ్యక్షులుగా గాజుల సతీష్, చింత రమేష్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు) :**



కొత్తకొండ పురుషుల పొదుపు సంఘం 1 అధ్యక్షులుగా గాజుల సతీష్, సంఘం 2 అధ్యక్షులు గా చింత రమేష్, ఉపాధ్యక్షులుగా బండ చంద్రయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. మంగళవారం 19వ, వార్షికోత్సవం పురస్కరించుకొని అధ్యక్షులు గాజుల సతీష్, గణకులు కంకల రాజు 19వ, వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ, పురుషులకు పొదుపు సంఘం 2005 వ, సంవత్సరంలో ప్రారంభమైన సంఘం 54 లక్షల 62వేల నిధులతో కొనసాగుతుందని, ఈ సంవత్సరం ఒక లక్ష 66 వేల, 470 రూపాయలు మిగులు లాభం వచ్చినట్లు, ఇట్టి లాభాన్ని సభ్యులకు 88% పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 407 సభ్యులతో కొనసాగుతున్న సంఘం 24 లక్షల 94 వేల నియమిత పొదుపులతో నడుస్తుందని తెలిపారు. సంఘ ఆస్తులు ఆరు లక్షల 68 వేల 931 రూపాయి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఘనకులు రవీందర్, కొత్తకొండ పురుషుల పొదుపు సంఘం ..2.. అధ్యక్షులు చింత రమేష్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ఎంపిటిసి యాటపోలు శ్రీనివాస్ రాజమణి, మాజీ సర్పంచ్ దూదల సంపత్ ప్రమీల, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల కృష్ణ, సంఘ సభ్యులు పీడిసెట్టి కనకయ్య, కొక్కరకొండ రాజు, గోదల సంపత్, బుర్ర రంజిత్, గుర్రాల భాస్కర్ రెడ్డి ,లక్ష్మణ్ నాయక్ ,భూక్య మొగిలి తదితరులతోపాటు కమిటీ సభ్యులు గూగులోత్ వెంకటస్వామి, రాస మల్లేశం, కొంద్ర రాజమౌళి, తాళ్లపల్లి యాదగిరి, యాటపోలు రవీందర్, బండ చంద్రమౌళి, బొల్లి యుగంధర్ ,మారెడ్డి సంజీవరెడ్డి, లతోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం పాలకవర్గం నూతన అధ్యక్షులుగా గాజుల సతీష్ ను తిరిగి ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉ పాధ్యక్షుడిగా బండ చంద్రయ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పదవి విరమణ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు.

## వ్యవసాయ బావిలో మొసలి ప్రత్యక్షం

### రంగసాగర్ మొసళ్ళ మడుగులో వదిలిన అటవీ సిబ్బంది

**రాయికల్ ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం దావనపల్లిలోని ఓ వ్యవసాయ బావిలో మొసలి ప్రత్యక్షం అయ్యింది. కుర్ర ఆశాలు అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో మొసలి కనిపించడంతో వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మొసలిని బంధించి రంగసాగర్ గ్రామంలో మొసళ్ళ మడుగులో వదిలి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య జమున రవీందర్, రేంజ్ ఆఫీసర్ నరేష్, బీట్ ఆఫీసర్ సంధ్య కవిత తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా నాబర్డ్ శిక్షణ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 14 (ప్రజామంటలు):**



భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో నాబార్డ్ సహకారంతో స్పందన సేవా సొసైటీ ఆధ్వ ర్యంలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ కేంద్రాన్ని నాబార్డ్ ఏజిఎం ఎల్. చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలందరికీ చేయూతనిచ్చే దిశగా నాబార్డ్ పనిచేస్తుందని అన్నారు. వ్యవసాయ రంగంలో మహిళలందరినీ ఆర్థికంగా అభివృద్ధి పథంలో గెలిపించడం కోసం, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన దిశగా వారికి ఆర్థిక స్వాలంబన దిశగా నడిపించాలనే ఉద్దేశంతో గ్రామాలలో 30 మంది మహిళలను ఏకం చేసి శిక్షణ ఇస్తున్నామని అన్నారు. శిక్షణ అనంతరము బ్యాంకుల ద్వారా లోన్ సౌకర్యం ఉంటుందని, దీనిని అందరు వినియోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం శ్రీనివాస్, ఎస్బిఐ మేనేజర్, స్పందన సేవా సొసైటీ అధ్యక్ష అధ్యక్షురాలు శ్రీమద్ శోభారాణి, కో. ఆర్డినేటర్స్, ట్రైనరు సౌమ్యతో పాటు 30 మంది మహిళలు పాల్గొన్నారు.





**జగిత్యాల జిల్లాలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జెడ్పీ సీఈవో గౌతం రెడ్డి, డి.అర్.డి.వో సంపత్ రావు, అడిషనల్ డి.అర్.డి.వో మధన్ మోహన్ మరియు మండల పరిషత్ అభివృద్ధి ఆధికారులు జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిశారు**

